



శ్రీకాకుళం సాయి విద్యామందిర్ విద్యార్థినుల ప్రదర్శన

స్వాతంత్య్ర సంబరం

- జిల్లా కేంద్రంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు
- ఆలోచింపజేసిన ప్రభుత్వ శాఖల శకటాలు



జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి



ప్రసంగిస్తున్న మంత్రి





విద్యార్థుల ప్రదర్శనలు





స్వాతంత్ర్య సమరయోధుల భార్యలు అప్పలనరసమ్మ, జయలక్ష్మిని సత్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

జిల్లా కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకాకుళం పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక, సాహస ప్రదర్శనలు, విభిన్న వేషధారణలు, నృత్యాలు ఆహూతులను అలరించాయి. వివిధ శాఖలు రూపొందించిన శకటాలు ఆలోచింపజేశాయి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను మంత్రితో పాటు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరామర్శించారు. ఉత్తమ అధికారులు, సంస్థలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి వేడుకలను ఆసక్తిగా తిలకించారు.

అవినీతి రహిత పాలనే ధ్యేయం: మంత్రి అచ్చెన్నాయుడు

'అవినీతి రహిత పాలన అందించడమే ధ్యేయం. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తాం. పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది'. అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మాట్లాడారు. 'జిల్లా రైతులు అధిక ఆదాయం సాధించేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం 1,15,736 హెక్టార్లలో పంటల సాగుపూర్తయింది. ఈ ఖరీఫ్‌లో 8.72 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేశాం. రాయితీపై నాణ్యమైన విత్తనాలు 35,061 క్వింటాలు, ఎరువుల 34,713 టన్నులు ఎరువుల అందజేశాం. సాగు రుణాల కింద రూ.1246.75 కోట్లు పంపిణీచేశాం. జిల్లాలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు టెక్నాలజీ, శిక్షణను రైతులకు ఇస్తున్నాం. భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం అధ్యయనం చేపట్టేందుకుగాను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాం. అతి త్వరలో హార్బర్ నిర్మాణం సాధ్యతపై అధ్యయనం చేపడతాం. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో సాగరమాల ప్రాజెక్టు కింద రూ.365.81 కోట్లతో బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీని ద్వారా 3,840 మంది మత్స్యకారులకు ప్రత్య క్షంగా ఉపాధి లభిస్తుంది. పరోక్షంగా 16వేలమందికి ప్రయోజనం చేకూరుతుంది. వన్యప్రాణుల బాధిత కుటుంబాలకు రూ.10లక్షలకు పరిహారాన్ని పెంపుదల చేశాం. ప్రభుత్వం ఇసుకపై కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నాం. నాగావళి, వంశధార నదుల్లో మరో పది ఇసుక రీచ్‌లను ఏర్పాటుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నాగావళి, వంశధార, బాహుదా నదుల జలవనరులను సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేయవచ్చు. అందుకే వంశధార ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టులలో చేర్చాం. వచ్చే ఏడాది జూన్ నాటికి వంశధార ప్రాజెక్టు పనులు పూర్తవుతాయి. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను వచ్చేఏడాది పూర్తిచేస్తాం. పరిశ్రమలను ఏర్పాటుచేసి జిల్లా యువతకు ఉపాధి కల్పిస్తాం. సమగ్ర కలెక్టరేట్ భవనాన్ని ఈ నవంబర్‌కు, కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణాన్ని వచ్చేఏడాడి ఆగస్టుకు పూర్తిచేస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం-ప్రధానమంత్రి పోషణ్ గ్రామం ద్వారా జిల్లాలో 1,53,226 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను అందజేశాం. నిరుద్యోగుల కోసం జిల్లాలో ప్రతినెలా ఒక మెగా జాబ్ మేళా.. మరొక మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా నిరుపేద గిరిజనులకు 1,650 ఇళ్లు మంజూరయ్యాయి. దీని ద్వారా 16 బహుళ ప్రయోజన కేంద్రాలను నిర్మిస్తాం.



ప్రథమ బహుమతి పొందిన న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు



ద్వితీయ బహుమతి పొందిన గార కేజీబీవీ విద్యార్థినులు



భరతమాత వేషధారణలో విద్యార్థిని

● నిరుద్యోగ గిరిజన యువతకు ప్రపంచంలో అత్యంత డిమాండ్ సాధించిన ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డాటా ఎనాలసిస్ సాఫ్ట్‌వేర్‌లో శిక్షణ అందించేలా చర్యలు తీసుకున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా తెల్లకార్డుదారులకు ఏడాదికి రూ.25 లక్షల విలువైన ఆరోగ్యబీమా అందిస్తున్నాం. పేదల ఆకలిని తీర్చేందుకు శ్రీకాకుళంలో రెండు, పలాసలో ఒకటి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం కింద ఈ ఏడాది ఏప్రిల్ నుంచే పింఛన్ల మొత్తం పెంపుదలచేసి సచివాలయ సిబ్బందితో పంపిణీ చేశాం. 6,077 ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తాం.' మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాద్‌అహ్మద్ ఖాన్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోలీసుల కవాతు



తృతీయ బహుమతి, ఐటీడీఏ పోస్ట్ మెట్రిక్ విద్యార్థినులు

బహుమతులు అందజేత..

అరసవల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. శ్రీకాకుళం న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'వందేమాతరం' నృత్యానికి ప్రథమ బహుమతి, గార కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ప్రదర్శించిన 'ఎలుగెత్తి పాడరా...వందేమాతరం' నృత్యానికి ద్వితీయ బహుమతి, ఐటీడీఏ విద్యార్థులు ప్రదర్శించిన 'థింసా' నృత్యానికి తృతీయ బహుమతి లభించింది. అలాగే శ్రీకాకుళం సాయి విద్యామందిర్ విద్యార్థులు ప్రదర్శించిన 'జయతు జయతు భారతం' నృత్యానికి కన్సొలేషన్ బహుమతి లభించింది. ● జిల్లాలోని 12 ప్రభుత్వ శాఖలు తమ సేవలు, పథకాలు, అభివృద్ధిని సూచిస్తూ శకటాల ద్వారా సందేశాత్మకంగా ప్రదర్శన నిర్వహించాయి. ఇందులో మహిళాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ శక టం ప్రథమ, వ్యవసాయ శాఖ శకటం ద్వితీయ, పౌరసరఫరాల శాఖ శకటం తృతీయ స్థానాల్లో నిలిచాయి. ● ఉత్తమ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 224 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ● ప్రమాదంలో మరణించిన ఏడుగురు మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.35లక్షల నమూనా చెక్కును అందజేశారు. ● స్వాతంత్ర్య సమరయోధులు కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన దివంగత మంత్రి అప్పలరామయ్య భార్య అప్పలనరసమ్మ (92), చిట్టియ్యవల సకు దివంగత కరుకోల రాజన్న భార్య జయలక్ష్మి (86)ని మంత్రి అచ్చెన్నాయుడు సన్మానించారు.



ప్రథమ బహుమతి పొందిన ఐసీడీఎస్ శకటం



ద్వితీయ బహుమతి: వ్యవసాయ శాఖ



తృతీయ బహుమతి: పౌర సరఫరాల శాఖ శకటం

హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితరులు

అరసవల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వాంబే కాలనీలోని ఐసీడీఎస్ కార్యాలయం నుంచి మిల్లు జంక్షన్ వరకు ఈ ర్యాలీ జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండుశంకర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెండాను ఎగురవేసేందుకు స్తంభం ఎక్కి..

● విద్యుదాఘాతంతో యువకుడి మృతి

పలాస, ఆగస్టు 15: విద్యుత్ స్తంభంపై జాతీయ పతాకాన్ని కట్టేందుకు ఎక్కి విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుమారు 30 ఏళ్ల వయసు ఉండే గుర్తు తెలియని ఓ యువకుడు ఉదయం 9 గంటల సమయంలో చేతితో జాతీయ జెండాను పట్టుకుని విద్యుత్ స్తంభాన్ని ఎక్కాడు. అది చూస్తున్న వారందరూ బస్టాండు భవనంపై జెండా ఎగురవేస్తున్నాడని భావించారు.. ఆ యువకుడు విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతానికి వెళ్లి జెండా జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ఇంకా పైకెక్కి విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. ఈ ఘటనలో కుడిచేయి సగం వరకు కాలిపోయింది. రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రెండు రోజులుగా ఈ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు సేకరిస్తున్నాడని స్థానికులు పేర్కొన్నారు.

విద్యుత్ వ్యవస్థ మారేనా?

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- పాతకాలం నాటి లైన్లే గతి
- పట్టించుకోని గత సర్కారు
- కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

ఇచ్ఛాపురం, ఆగస్టు 15: వైసీపీ పాలనలో జిల్లాలో విద్యుత్ శాఖ పనితీరు అస్తవ్యస్తంగా ఉండేది. అధికారుల ప్రకటనలకు, వాస్తవ పరిస్థితికి పొంతన ఉండేది కాదు. ప్రధానంగా విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో పాటు పర్యవేక్షించే అధికారులు లేరు. అసిస్టెంట్ లైన్‌మెన్లు, లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఏఈలు, ఏడీల కొరత అధికంగా ఉంది. పదవీ విరమణతో చాలా పోస్టులు ఖాళీ అవుతున్నా వాటిని భర్తీ చేయడం లేదు. అటు బదిలీలు, పదోన్నతులతో చాలా పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. దీంతో వినియోగదారులకు అత్యవసర సేవలు అందడం లేదు. పాడైన విద్యుత్ పరికరాలతో సిబ్బంది కుస్తీలు పట్టాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జిల్లాలో విద్యుత్ సమస్యలు పరిష్కారమవుతాయని వినియోగదారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలో 38 మండలాలు, 1600 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మొత్తం 8.68 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. దాదాపు 300 మంది మాత్రమే సిబ్బంది ఉన్నారు. వర్షాకాలం, ఈదురుగాలుల సమయంలో సిబ్బందిపడే బాధలు వర్ణనాతీతం. దీనికి తోడు దశాబ్దాల కిందట వేసిన స్తంభాలు, విద్యుత్ లైన్లు ఎప్పటికప్పుడు పాడవుతున్నాయి. వాటిని సరిచేయాల్సిన ప్రభుతాలు మిన్నకుండిపోతున్నాయి. అటు ట్రాన్స్‌ఫార్మర్లు సైతం ఏళ్లతరబడి మార్చడం లేదు. దీంతో తరచూ మొరాయిస్తున్నాయి.

చాలీచాలని సిబ్బంది

ప్రస్తుతం జిల్లాలో ఏడీలు 21 మంది ఉన్నారు. ఏఈలు 67 మందికిగాను 51 మంది, లైన్‌మెన్లు 172కు 152 మంది, అసిస్టెంట్ లైన్‌మెన్లు 200 మందికిగాను 140 మంది, జూనియర్ లైన్‌మెన్లు 222 మందికిగాను కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు 556 మంది ఉన్నట్టు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఒక్కో మండలంలో 50కు మించి రెవెన్యూ గ్రామాలు ఉంటాయి. కానీ ఉండేది నలుగురు లైన్‌మెన్లు మాత్రమే. కొత్త విద్యుత్ కనెక్షన్లు, మొండిబకాయిల వసూలు, విద్యుత్ మరమ్మతుల పనుల్లో పనిభారం ఎదుర్కొంటున్నారు.



ఇచ్ఛాపురం విద్యుత్ సబ్ స్టేషన్

సమస్యలు పరిష్కరిస్తున్నాం

జిల్లాలో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తున్నాం. సిబ్బంది కొరత మాట వాస్తవమే. అయినా ఉన్న సిబ్బందితో పనిచేయిస్తున్నాం. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. వర్షాకాలం కావడంతో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో ఎనర్జీ అసిస్టెంట్లు సైతం మంచి సేవలు అందిస్తున్నారు.

- ఎన్.కృష్ణమూర్తి, ఎస్ఈ, విద్యుత్ శాఖ, శ్రీకాకుళం

ఎన్‌సీఈఆర్‌టీ 'ప్రయాస్' పోటీ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్&ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ మేథమెటిక్స్(డీఈఎస్‌ఎం)- 'ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ యాస్పిరింగ్ స్టూడెంట్స్(ప్రయాస్) 2024 స్కీమ్' గైడ్‌లైన్స్ విడుదల చేసింది. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మేథమెటిక్స్ విభాగాల్లో ఆసక్తిని కలిగించి పరిశోధనల దిశగా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఈ ప్రోగ్రామ్‌ని ఉద్దేశించారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పరీక్షించి వారి సృజనాత్మకతను పెంపొందించేలా పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లోని ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి శాస్త్రీయంగా పరిశోధనలు చేయాలి. ఇందుకు తమ పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవచ్చు.

తమ పరిశోధనల వివరాలతో ప్రాజెక్ట్ ప్రపోజల్‌ను సంస్థ ఈ మెయిల్‌కు పంపాలి. ప్రాజెక్ట్ వర్క్ వ్యవధి ఏడాది. అవసరం మేరకు మరో ఆర్నెల్లు పొడిగించే వీలుంది. నిబంధనల ప్రకారం పూర్తిచేసిన ప్రాజెక్ట్ పరిశోధన పత్రాలను ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.

అర్హత: తొమ్మిది నుంచి పదకొండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు నాటికి విద్యార్థుల వయసు 14 నుంచి 18 ఏళ్ల మధ్య ఉండాలి. ఒకరు లేదా ఇద్దరు విద్యార్థుల గ్రూప్ తమ టీచర్, హెచ్ఈఐ సహకారంతో రీసెర్చ్ చేయవచ్చు. తొమ్మిది నుంచి పన్నెండోతరగతి వరకు సైన్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/మేథమెటిక్స్ బోధించే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) గైడ్‌గా వ్యవహరించవచ్చు. ఒక పాఠశాల నుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 25



- **దరఖాస్తుల స్క్రీనింగ్:** ఆగస్టు 31
- **ప్రాజెక్ట్ ప్రపోజల్ సెలెక్షన్‌కు చివరి తేదీ:** సెప్టెంబరు 5
- **జ్యూరీ ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌ల సమాచారం:** సెప్టెంబరు 10న
- **ప్రాజెక్ట్ రీసెర్చ్ వర్క్ ప్రారంభం:** సెప్టెంబరు 15 నుంచి
- **ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసేందుకు చివరి తేదీ:** 2025 సెప్టెంబరు 14
- **ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిషన్:** 2025 సెప్టెంబరు 20
- **ఈ మెయిల్ ఐడీ:** prayaasncert@gmail.com
- **వెబ్‌సైట్:** ncert.nic.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/W6jLfS4లో చదవండి.

దిక్సూచి DIKSUCHI

Corteva Agriscience

Description: An initiative of Corteva Agriscience India Pvt. Ltd., this program aims to provide financial assistance to meritorious students pursuing postgraduate, doctoral or undergraduate courses in the area of agriculture, as well as students in Classes 11 and 12 with STEM subjects.

Eligibility: Female students in postgraduate (MBA/ M.Sc./ M.Tech.), doctoral, or undergraduate courses, as well as for those in Classes 11 and 12 with STEM subjects (government/private schools).

- The applicant's annual family income must be 6,00,000 or less. Students from across India can apply. Children of employees of Corteva & Buddy4Study are not eligible.

Prizes & Rewards:
- For PG students: INR 50,000
- For UG students: INR 25,000
- For school students: INR 10,000

Last Date to Apply: 13-09-2024
Short Url: www.b4s.in/aj/CASP4

Infosys Foundation

Description: An initiative by Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) subjects.

Eligibility: Female students who are citizens of India and enrolled in the first year of their 4-year undergraduate course in the fields of engineering, medicine (MBBS), and other related STEM subjects at institutes of repute (NIRF accredited) are eligible.

Applicants must have obtained admission into the identified colleges and must have completed their Class 12. The annual family income of the applicants from all sources must be less than or equal to 8 lakh. Candidates must not have availed other scholarships for the same expenses

Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1 lakh per annum, covering tuition, living expenses, and study materials, for the duration of the course against paid receipts.

Last Date to Apply: 15-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS2

SCHOLARSHIP ALERT

KSB Scholarship

Description: KSB Ltd through Care Charitable Trust invites applications from female students in their first year of a diploma in engineering or any polytechnic course to provide them with financial support for their studies.

Eligibility: Girls studying in the first year of a diploma in engineering or any polytechnic course. Students studying or having domiciles in and around Pune, Nashik, Ahmednagar, Satara, and Coimbatore. Students who have scored more than 60% marks in their previous classes are eligible to apply. Students' family income from all sources should be less than INR 8 lakh per annum. Children of employees of KSB Care Charitable Trust and Buddy4Study are not eligible.

Prizes & Rewards: Scholarship of INR 25,000 and mentorship support
Last Date to Apply: 16-09-2024
Short Url: www.b4s.in/aj/KSBMP1

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

ఐపీఎస్ ఆఫీసర్‌గా...

విష్వక్ సేన్ కథానాయకుడిగా శ్రీధర్ గంటా దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. 'వీ.ఎస్ 13' వర్కింగ్ టైటిల్. గురువారం చిత్రీకరణ ప్రారంభించారు. కన్నడ నటి సంపద హీరోయిన్. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సెప్టెంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. గ్రామీణ నేపథ్యంలో విభిన్న



పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విష్వక్ నిజాయితీ గల ఐ.పీ.ఎస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: కిశోర్‌కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిన నేపథ్యంలో రామ్‌చరణ్ తన కుటుంబంతో గురువారం మెల్‌బోర్న్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగే ఈ చలనచిత్రోత్సవంలో ఇండియన్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అంబాసిడర్ పురస్కారాన్ని రామ్‌చరణ్ అందుకోనున్నారు.

కంటతడి పెట్టించిన కవిత

విలక్షణ నటుడు, గాయకుడిగా సుపరిచితుడైన ఆయుష్మాన్ ఖురానా పశ్చిమ బెంగాల్‌ను కుదిపేస్తున్న ట్రైనీ వైద్యురాలి హత్య ఘటనపై తన కలం ఝుళిపించారు. బాధితురాలి ఆవేదనకు అక్షరరూపం ఇచ్చిన ఆయన ఆ కవితను చదువుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా వైరల్ అయింది. అది విన్న మనసున్న ప్రతి మనిషి కళ్లు ఆర్తితో చెమర్చుతున్నాయి. 'నేనే అబ్బాయిని అయి ఉంటే గది తలుపు వేయకుండా నిద్రపోవచ్చు కదా' అంటూ మొదలైన కవిత మగవాడిగా ఉండడంలోని స్వేచ్ఛను, ఆడపిల్లలపై ఉన్న పరిమితులను వర్ణిస్తూ సాగింది. తన ఆవేదనను



ఆయుష్మాన్ ఆవిష్కరించిన తీరుతో ఆ కవిత విన్న ప్రతి ఒక్కరూ ఆ వైద్యురాలి ఆవేదనను అనుభూతి చెందుతున్నారు. 'నిర్భయ హత్య ఘటన జరిగి 12 ఏళ్లు... అయినా మనలో మార్పు రాలేదు. ఇప్పుడు మళ్లీ అదే తరహా ఘటన' అని నటి కరీనా కపూర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలియాభట్, ప్రీతిజింతా సహా పలువురు బాలీవుడ్ నటీనటులు ఈ ఘటనను ఖండించారు.

భావోద్వేగాల సమ్మేళనం


బండి సరోజ్‌కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'పరాక్రమం'. ఈ నెల 22న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ కిషన్ మాట్లాడుతూ "సరోజ్ కుమార్ నిజాయితీ గల దర్శకుడు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. "ప్రతీ కామన్ మ్యాన్‌కు కనెక్టయ్యే చిత్రమిది. ఈ సినిమా ఎన్నో భావోద్వేగాల సమ్మేళనం" అని దర్శకుడు బండి సరోజ్‌కుమార్ అన్నారు.





సమంత సమాధానం?

సమంత ఏం చేసినా సంచలనమే. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన సెల్ఫీ చర్చనీయాంశమైంది. ఇది నాగచైతన్య నిశ్చితార్థం తర్వాత ఆమె పోస్ట్ చేసిన తొలి ఫొటో కావడమే అందుకు కారణం. ఇందులో సమంత స్టైలిష్‌గా కనిపించారు. ఈ స్టిల్‌లో సమంత ఎడమ కణతపై మధ్యవేలును ఉంచారు. దర్శకుడు రాజ్ నిడమోరుతో డేటింగ్‌లో ఉన్నారంటూ తనపై వస్తున్న పుకార్లను పట్టించుకోబోనని శామ్ చెప్పకనే చెప్పారని కొందరు నెటిజన్లు అంటున్నారు. 'ది మ్యూజియం ఆఫ్ పీస్ అండ్ క్వైట్' అని రాసున్న టీషర్ట్‌ను సమంత ధరించారు. దీంతో ఈ కొటేషన్ ద్వారా కొందరికి సమంత సరైన సమాధానం చెప్పారని మరో అభిమాని వ్యాఖ్యానించారు.





దసరా బరిలో పొట్టేల్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించిన చిత్రం 'పొట్టేల్'. సాహిత్ ఎం. దర్శకత్వంలో నిశాంక్‌రెడ్డి, సురేశ్ కుమార్ సడిగె నిర్మించారు. గురువారం చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ పోస్టర్‌ను విడుదల చేశారు.

అక్టోబర్‌లో హారర్ థ్రిల్లర్

వెంకటసాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం 'ద డిజర్వింగ్'. ఈ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను కోకా సింగ్ అరోర దర్శకత్వంలో వెంకటసాయి గుండ, తిరుమలేశ్ గుండ్రాత్, విస్మయ్‌కుమార్ కొత్తపల్లి నిర్మించారు. సమాజంలో జరిగే పలు అంశాలను ఆధారం చేసుకుని విభిన్నంగా తెరకెక్కింది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. 'ద డిజర్వింగ్'ను అక్టోబరు 1న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.





బాలల చిత్రం అభినవ్

భీమగాని సుధాకర్ గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్'. సమ్మెట గాంధీ, సత్య ఎర్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "బాలకార్మిక వ్యవస్థను, గంజాయి మాఫియాను నిర్మూలించడమే ఈ సినిమా ప్రధాన కథాంశం. ఇది అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. ప్రేక్షకులను కట్టిపడేసే భావోద్వేగాలు ఈ సినిమాలో ఉన్నాయి. సామాజిక చైతన్యమే ఈ సినిమా ధ్యేయం" అని అన్నారు.

వినాయక చవితికి విడుదల

రాజ్‌తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'భలే ఉన్నాడే'. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను జె.శివసాయి వర్ధన్ దర్శకత్వంలో ఎన్.వి.కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి సమర్పిస్తున్నారు. తాజాగా, మేకర్స్ ఈ సినిమా డేట్‌ను ప్రకటించారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రాన్ని సెప్టెంబరు 7న విడుదల చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది.



జీరోలో హీరోగా

నటుడు శివాజీ రాజా తనయుడు విజయ్‌రాజా హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'జీరో'. ఈ స్పోర్ట్స్ డ్రామాను లక్ష్మీనారాయణ దర్శకత్వంలో ఆర్.లక్ష్మణరావు, ఆర్.శ్రీను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తనికెళ్ల భరణి మాట్లాడుతూ "మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పక విజయం సాధిస్తుంది" అని చెప్పారు. "అన్ని వర్గాల ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది" అని దర్శకుడు లక్ష్మీనారాయణ అన్నారు. "ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఆసక్తికర అంశం ఉంది" అని నిర్మాత ఆర్.లక్ష్మణరావు తెలిపారు.







● అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు

ఉత్తమ సేవకులకు గుర్తింపు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం పురస్కారాలను అందించి అభినందించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్, జేసీ ఫర్మద్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.
(ఆంధ్రజ్యోతి, శ్రీకాకుళం)



డి.అనూరాధ, డిప్యూటీ తహసీల్దార్ | టి.సూర్యనారాయణ జేసీ దఫేదార్ | జి.స్పందన, సీ.అసిస్టెంట్ డి.సెక్షన్(కలెక్టరేట్) | శ్రీనివాసరావు, జి.సెక్షన్ సూపరిండెంట్,కలెక్టరేట్ | డా.బి.మీనాక్షి, డీఎంహెచ్‌వో | బి.శాంతిశ్రీ, డీఎస్‌వో



జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్, జేసీ



రషీద్ అహ్మద్, హెచ్‌డీటీ ఎల్ఎన్‌పేట | ఎస్.మురళి, డిప్యూటీ తహసీల్దార్ | సుధీర్ కుమార్ సాహు, డీసీఎస్ఎం దఫేదార్ | ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే | బి.గోవిందరావు, మండల సర్వేయర్, ఆమదాలవలస | ఎం.జగదాంబ, మహిళా హెడ్ కానిస్టేబుల్ | కె.రాజశేఖర్, ఎఫ్ఆర్వో (సోషల్ ఫారెస్ట్) | ఎం.నిహారిక, ఫారెస్ట్ రేంజ్ అధికారి | ఎస్‌వీ రమణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏసీబీ | డీవీవీ సతీష్‌కుమార్ సీఐ, పోలీస్ విజిలెన్స్ | జీఎస్ దివాకర్ నాయుడు, జైలర్, జిల్లా జైలు



పి.శ్రావణ్‌కుమార్ డ్వామా హెచ్‌ఆర్ | కె.శ్రీరామమూర్తి, ఉద్యానవన అధికారి | ఎస్.సత్యప్రసాద్, పీఆర్వో | ఎన్.రాజు, డివిజనల్ పీఆర్వో | కిరణ్‌కుమార్, ఏడీ, కోఆపరేటివ్ | కొర్ల స్వప్నవాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బీఆర్ఏయూ | పి.అనితారాణి, లెక్చరర్, డైట్ | టీవీవీఎం రాజు, ఏఈఈ పీఐయూ | ఎస్.శ్రీనివాసరావు జూ.అసిస్టెంట్, పీఆర్ | పీకే ప్రవీణ్‌కుమార్, ఏఈఈ, కవిటి | కె.రమణారావు, లీడింగ్ ఫైర్‌మెన్(కోటబొమ్మాళి) | ఎన్.సుధారాణి, మహిళా వార్డర్, జిల్లా జైలు

ఆర్టీసీ బస్సు ఢీకొని సీఐఎస్ఎఫ్ జవాన్ మృతి



ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఆమదాలవలస: దివాంజీపేట జంక్షన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ సీఐఎస్ఎఫ్ జొవన్ మృతి చెందిన ఘటన చోటు చేసు కుంది. ఎస్ఐ కె.వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు.. కొత్తూరు మండలం కలిగాం గ్రామానికి చెందిన పేడాడ రాము(35) సీఐఎస్ఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సెలవుపై వచ్చిన రాము ద్విచక్ర వాహనంపై ఆమదాలవలస నుంచి స్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు వంశధార కుడి ప్రధాన కాలువపై ఉన్న వంతెన మలుపు వద్ద ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఉన్న రాము హెల్మెట్ ధరించినప్పటికీ తీవ్రమైన రక్తస్రావం జరగడంతో అక్కడి కక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య పార్వతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణాలు హరిస్తున్న మలుపు

అలికాం-బత్తిలి ప్రధాన రహదారిలో రాధాకృష్ణాపురం, దివంజిపేట జంక్షన్ల వద్ద వంశధార కుడి ప్రధాన కాలువపై ఏర్పాటు చేసిన వంతెన వద్ద రెండు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. రెండు వైపుల నుంచి వస్తున్న వాహనాలు ఎదురుపడే వరకు కనిపించవు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతో మంది ప్రాణాలు కోల్పోతోంది. గతంలో కూడా హిరమండలం వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులు మలుపు వద్ద వంతెనను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఆమదాలవలస మేదరవీధికి చెందిన మరో యువకుడు కూడా ఇదే ప్రాంతంలో ప్రాణాలు కోల్పయాడు. శ్రీకాకుళానికి చెందిన ముగ్గురు యువకులు కారుపై వెళుతూ ఇదే మలుపు వద్ద లారీ ఢీకొని ఒకరు మరణించగా, ఇద్దరు క్షతగా త్రులుగా మిగిలారు. సరుబుజ్జిలికి చెందిన ఓ మహిళ ఆటోలో ప్రయాణం చేస్తూ ఈ మలుపు వద్దకు వచ్చేసరికి అదుపు తప్పి రోడ్డు మీద పడి అక్కడికక్కడ మృతి చెందింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



గాయపడిన జగన్

టెక్కలి: స్థానిక ఎన్ఎం రోడ్డులో చిన్ననారాయణపురం సమీపంలో నౌపడా నుంచి వస్తున్న ఓ ద్విచక్రవాహనం, టెక్కలి నుంచి వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన డంతో ముగ్గురికి గాయాలయ్యాయి. కస్పా నౌపడాకు చెందిన వాకాడ జగన్ ద్విచక్ర వాహనంపై టెక్కలి వస్తుండగా సబ్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి చంద్రమౌళి, ఆయన కుమార్తె లిఖిత నౌపడా వైపు వెళ్తుండగా ఒకరికొకరు ఢీకొనడంతో జగన్‌కు తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు 108 వాహనంపై క్షతగాత్రుడిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకు వెళ్లగా మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళంకు తరలించారు. మిగిలిన ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సును ఢీకొన్న ఆటో: ముగ్గురికి గాయాలు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి.. ప్రహరాజపాలెం గ్రామానికి చెందిన చక్రమహంతి రాజారావుకు చెంది న ఆటోలో సంపతినగర్‌కు చెందిన ఇజ్జాడ గురునాథం, అతని భార్య, ఇరువురు మనవ రాళ్లతో బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళుతున్న సమయంలో ముందు వెళుతున్న ప్రైవేటు బస్సును ఆటో ఢీకొంది. ఈ ఘటనలో గురునాథం, అతని భార్య చెంచలమ్మ, ఆటో డ్రైవర్ చక్రమహంతి రాజారావు గాయాలపాలయ్యారు. వెంటనే స్థానికులు సీహెచ్ సీకి తరలించగా వైద్యసేవలు పొందారు. గురునాథరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహ్మద్ యాశిన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి..

నరసన్నపేట: నరసన్నపేట మండలం జమ్ము జంక్షన్ వద్ద గురువారం రాత్రి ఫ్లై ఓవర్‌పై గుర్తు తెలియని వాహనం ఢీకొని సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన సింహాచలం అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సింహాచలాన్ని శ్రీకాకుళం నుంచి టెక్కలి వైపు వెళ్తున్న వాహనం ఢీకొంది. స్థానికులు గుర్తించి సింహా చలాన్ని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు అపస్మారక స్థితిలో ఉన్నారు. వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

21 మద్యం బాటిళ్లు స్వాధీనం

వజ్రపుకొత్తూరు: స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొందరు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి 21 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ స్టేషన్ సీఐ ఎంఆర్‌వీ అప్పారావు తెలిపారు. గురువారం వెంక టాపురం వద్ద చేసిన దాడులలో నందిగాం మండలం కణితూరుకి చెందిన అన్నెపు చక్రధర్ రావు వద్ద 11 మద్యం బాటిళ్లు, అలాగే వజ్రపు కొత్తూరుకు చెందిన కదంబాల ఢిల్లేశ్వరరావు వద్ద నుంచి 10 బాటిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసులునమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పీవీ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం నర్సింహమూర్తి విగ్రహావిష్కరణ



నర్సింహమూర్తి మాస్టారు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గ్రామస్థులు

సంతబొమ్మాళి: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు, బోరుభద్ర జడ్పీ ఉన్నత పాఠశాల తొలి హెడ్‌మాస్టర్ మణిపాత్రుని నర్సింహమూర్తి విగ్రహాన్ని పాఠశాల ఆవరణ లో గ్రామస్థులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత హెచ్‌ఎం రామకృష్ణ మాట్లాడుతూ.. పాఠశాల ఏర్పాటు, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు నర్సింహమూర్తి మాస్టారు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. మారుమూల గ్రామ మైన బోరు భద్రకు 1975లోనే హైస్కూల్ మంజూరు చేయించి, ఎందరో విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. గ్రామస్థులు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆయన మనువడు విజయనగరం జేఎన్‌టీయూ సిండికేట్ సభ్యుడు బుడు మూరు రాజేష్, సర్పంచ్ బుసకల లక్ష్మీ కాంతం, లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ జయ చిన్నారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

శ్రీకాకుళం కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి నగరంలోని బాపూజీ కళా మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బెహరా మనోవికాసకేంద్రం చిన్నారులతో పాటు పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దివ్యాంగ విద్యార్థులు 'భరతమాతకు వందనం' గీతానికి నృత్యాభినయం చేశారు. అలాగే పలువురు విద్యార్థుల పుష్పాంజలి, వందేమాతరం గీతాలాపనలు అలరించాయి. కార్యక్రమంలో డీఈవో తిరుమల చైతన్య, రిటైర్డ్ సీఈవో సురంగి మోహనరావు, నృత్యదర్శకురాలు నీరజా సుబ్రహ్మణ్యం చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



దివ్యాంగ చిన్నారులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు

బంగారం దుకాణంలో చోరీకి యత్నం

● పెరటి శ్లాబ్ విరగ్గొట్టి షాపులోకి ప్రవేశం
● తలుపులు రాకపోవడంతో పలాయనం

పలాస, ఆగస్టు 15: నిత్యం రద్దీగా ఉండే కాశీబుగ్గ కేటీ రోడ్డులో ఓ బంగారు దుకాణంలో దొంగలు బుధవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ప్రవేశించి దోపిడీకి యత్నిం చారు. అయితే తలుపులు రాకపోవడంతో పలాయనం చిత్తగించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. సిందిరి సతీష్ కుమార్ కేటీరోడ్డులో సాయినాథ జ్యూయ లర్స్‌ను నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి 10.20 గంటలకు షాపును మూసి వెళ్లిపో యారు. గురువారం ఉదయం పొరుగున ఉన్న షాపు యజమాని ఫోన్ చేసి వెనుక భాగంలో సీసీ శ్లాబ్ విరగొట్టి ఉందని చెప్పడంతో హుటాహుటిన షాపునకు వచ్చారు. దుకాణంలో బంగారం వస్తువులు అన్నీ ఉన్నట్లు గుర్తించారు. షాపు వెనుకభాగానికి వెళ్లి చూడగా సీసీ కెమెరాపై ముసుగు వేసి ఉండడాన్ని గమనించి దోపిడీకి విఫలయత్నం చేసి సాధ్యం కాక దొంగలు వెనుదిరిగినట్లు గుర్తించారు. వెంటనే కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐ విజయానంద్ ఘటనా స్థలానికి చేరుకొని షాపు యజమాని నుంచి వివరాలు సేకరించారు. శ్రీకాకుళం నుంచి క్లూస్‌టీం సభ్యులు వచ్చి సీసీ కెమెరాతో పాటు సీసీ శ్లాబ్ విరగ్గొట్టిన ప్రాం తాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు సతీష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి 10.30 గంటల సమయంలోనే చోరీకి దొంగలు ప్రయత్నిం చడం వ్యాపారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పోలీసు నిఘా లేకపోవడంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



వివరాలను సేకరిస్తున్న పోలీసు సిబ్బంది

సాంకేతిక లోపంతో నిలిచిన సీటీ స్కాన్ సేవలు

టెక్కలి: జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రెండురోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచి పోయాయి. సీటీ స్కాన్ యంత్రపరికరానికి సంబంధించి విద్యుత్ సరఫరా బ్రేక్ కావడం తో పవర్ మాడ్యుల్స్ దెబ్బతిన్నాయి. సీటీ స్కాన్ పరికరం ద్వారా బుధవారం ఉదయం ఓ రోగికి స్కాన్ చేస్తుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో సేవలు ఒక్క సారిగా నిలిచిపోయాయి. వెంటనే స్థానిక సాంకేతిక సిబ్బంది ఓ ప్రైవేటు డయాగ్నస్టిక్ సీటీ స్కాన్ మేనేజర్ అనిల్‌కుమార్‌కు సమస్య తెలియజేయగా ఆయన వచ్చి పరిశీలించారు. విద్యుత్ నిలిచి పోవడంతో దెబ్బతిన్న సాంకేతిక పరికరాన్ని బెంగుళూరు నుంచి రప్పించే ప్రయత్నాలు చేపట్టారు. శుక్రవారం నాటికి సేవ లు అందుబాటులోకి వస్తాయని ఆయన చెబు తున్నారు. రోజుకి మూడు, నాలుగుసార్లు విద్యుత్ నిలిచి పోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని ఆయన పేర్కొన్నారు.



సీటీ స్కాన్ పరికరం

గవర్నర్ తేనేటి విందులో అలికాం సర్పంచ్

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ గురువారం ఇచ్చిన తేనేటి విందులో శ్రీకాకుళం రూరల్ మండలం అలికాం సర్పంచ్ రంధి రాజ్యలక్ష్మి, ఆమె భర్త అప్పలస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రు లు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్‌ను కూడా వారు కలిశారు.



అందుబాటులోకి టెనెక్టాప్లేస్ ఇంజక్షన్



ఇంజక్షన్లను విడుదల చేస్తున్న దృశ్యం

టెక్కలి: ఆకస్మికంగా గుండెపోటుకు గురై ఆసు పత్రికి వచ్చిన వారికి ప్రాథమికంగా రక్షించేందుకు గాను టెనెక్టాప్లేస్ ఇంజక్షన్‌ను హృదయరక్ష పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ ఇంజక్షన్‌ను జిల్లా కేంద్రంలోని రిమ్స్, టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రి, నరసన్నపేట ఏరియా ఆసుపత్రిల్లో వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఇంజక్షన్ గురువారం నుంచి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా.సూర్యారావు, డాక్టర్ లక్ష్మణరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు తెలిపారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పి.బాల అన్నారు. పాతటెక్కలిలో వంశధార కాలువ గట్టును ఆక్రమించుకున్నట్లు సమాచారం అందడంతో రెవెన్యూ సిబ్బంది సదరు ప్రాంతానికి వెళ్లి ఆక్రమణలను తొలగించారు. ఇది ప్రభుత్వ భూమిగా రికార్డులలో ఉందన్నారు. ఇలాంటి ఆక్రమణలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వి.గిరిరాజు, ఆర్ఐ పవిత్ర, సర్వేయర్ కె.తిరుపతిరావు పాల్గొన్నారు.

ఎస్సీ విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు

జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఎస్సీ విద్యార్థినులకు కెనరా బ్యాంకు తరఫున గురువారం స్కాలర్‌షిప్‌లు అందజేశారు. 5 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు నగదు అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నగేష్, అసిస్టెంట్ మేనేజర్ రాజు, ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

పాతపట్నం: ప్రతిభావిద్యార్థులకు కొరసవాడకు చెందిన చేనేత కార్మిక సంఘ నాయకుడు మంచు కృష్ణారావు రూ.55 వేల నగదు ప్రోత్సాహకాలు గురువారం అందించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచినవిద్యార్థులకు నగదు పురస్కారం అందించి అభినందించారు. హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామంగా శివరాంపురం

● మంత్రి అచ్చెన్నాయుడు



గ్రామస్థులతో ముచ్చటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి: శివరాంపురం గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దు తానని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం సాయత్రం రచ్చ బండ వద్ద గ్రామస్థులతో ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలను ఒక్కరొక్కరు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సంతబొమ్మాళి పంచాయతీ టీడీపీకి, కింజరాపు కుటుం బానికి కంచుకోట అని, పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి:ఎమ్మెల్యే ఎంజీఆర్

హిరమండలం: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం నగదు పురస్కారం, జ్ఞాపిక అందించి అభినందించారు. భవిష్యత్‌లో విద్యాపరంగా ఏమైనా సాయం కావాలంటే తనను కలవాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తలగాపు కేశవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిమ్మాడలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

కోటబొమ్మాళి: నిమ్మాడ కాలనీలో ఇటీవల పీజీ విద్యార్థిని కొంచాడ నీలమ్మ డెంగ్యూతో మృతిచెందడంతో గురువారం పంచాయతీ, వైద్య ఆరోగ్య సిబ్బంది పారిశుధ్య పనులను చేయించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలతో పీహెచ్‌సీ సిబ్బంది కాలనీలో రోడ్లు, కాలువను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ చేశారు.

ఎంపీడీవోగా తిరుమలరావు

మందస: ఎంపీడీవోగా వి.తిరుమలరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో విజయగనరం జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆయన తిరిగి మండలానికి వచ్చారు.

కొత్తమ్మ తల్లికి గాజులతో అలంకరణ

కోటబొమ్మాళి: ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని గురు వారం గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం కూడా గాజులమ్మ తల్లిగా అమ్మవారు దర్శనమిస్తారని ఆలయ అర్చకుడు రాజేష్ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈవో వాకచర్ల రాధాకృష్ణ భక్తులకు ఏర్పాట్లు చేశారు.

గాజులతో అలంకరించిన కొత్తమ్మతల్లి →



జిల్లా కేంద్ర ఆసుపత్రికి వీల్‌చైర్ల వితరణ

టెక్కలి: టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి పట్టణానికి చెందిన గేదెల శ్రీను, సోమేశు రెండు వీల్‌చైర్లను వితరణచేశారు. వీటిని గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సూర్యారావుకు టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సుందరమ్మ, రామకృష్ణ, లవకుమార్, కామేసు, ప్రసాద్‌రెడ్డి, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

నందిగాం: ఐఏఎస్ అధికారి సంషేర్‌సింగ్ పేరిట ఈనెల 12న నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులను అందించారు. నందిగాం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో జి.నర్సింహులు, ఉపాధ్యాయులు విజేతలకు నగదుపురస్కారం, జ్ఞాపికలను అందజేశారు.

ముువ్వన్నెల రెపరెపలు

● ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు గురువారం జిల్లా వ్యాప్తంగా సందడిగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు విద్యా సంస్థల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

- ఆంధ్రజ్యోతి బృందం


ఆమదాలవలస: కోర్టు ప్రాంగణంలో జెండాను ఎగురవేస్తున్న న్యాయాధికారిణి మణి


సోంపేట: బారువలో మాజీ సైనికులకు సన్మానిస్తున్న దృశ్యం


ఎచ్చెర్ల: అంబేడ్కర్ వర్సిటీలో..


పాతపట్నం: క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


గార: అంపోలు వద్ద జిల్లా జైలు ప్రాంగణంలో..


బూర్జ: మదనాపురం హైస్కూల్ వద్ద..


ఆమదాలవలస: మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే రవికుమార్..


జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


పొందూరు: జెండా ఎగురవేస్తున్న న్యాయాధికారిణి జ్యోత్స్న


పలాస: గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష


అరసవల్లి: టీడీపీ జిల్లా కార్యాలయంలో..


కలెక్టరేట్ ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్


జిల్లా పోలీసు కార్యాలయంలో..


ఎచ్చెర్ల: ట్రిపుల్ ఐటీ క్యాంపస్ 3కే వాక్‌థన్..


రణస్థలం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఎన్ఈఆర్..


కవిటి: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్


సోంపేట: తాళ్లభద్రలో శివలింగం ఆకారంలో..


జలుమూరు: సారవకోట మండలం దాసుపురం పాఠశాలలో..


శ్రీకాకుళం అర్బన్: జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో..


నరసన్నపేట: జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే రమణమూర్తి


అరసవల్లి: జడ్పీ కార్యాలయంలో..

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో..


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీఎం సోమశంకరరావు, సిబ్బంది

ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని 'ఆంధ్రజ్యోతి' శ్రీకాకుళం యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన బ్రాంచ్ మేనేజర్ ఆర్.సోమశంకరరావు మాట్లాడుతూ.. ఎంతోమంది త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. సంస్థ ఉన్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎడిటోరియల్, సర్క్యులేషన్, టెక్నికల్ తదితర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సన్‌షైన్ స్కూల్‌లో..


సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు

గుజరాతీపేట: నగరంలోని సన్‌షైన్ స్కూల్‌లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.ప్రదీప్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలితంగా నేడు స్వేచ్ఛగా ఉన్నామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తర్వాత విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ హైస్కూల్‌లో..


ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

గుజరాతీపేట: నగరంలోని వికాస్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కూన వేణుగోపాలరావు జాతీయ పతకాన్ని ఎగురవేసి మాట్లాడారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో వేయించిన స్వాతంత్ర్య సమర యోధుల వేషాధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, కో డైరెక్టర్ మురళి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి విద్యావిహార్‌లో..


పలాసరూరల్: జెండా ఎగురువేస్తున్న ట్రస్టు చైర్మన్ రామేశ్వరరావు

పలాస రూరల్: రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. జాతీయ జెండాను ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు ఎగుర వేసి నాటి త్యాగధనుల పోరాటాన్ని వివరించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు, తర్లాన రమేష్, ట్రస్టు ఉపాధ్యక్షుడు తాళాసు శ్రీను, బోయిన నర్సింహమూర్తి, చంద్రమౌళి పాల్గొన్నారు.

జెమ్స్ కళాశాలలో వేడుకగా

గుజరాతీపేట: రాగోలు సమీపంలో గల జెమ్స్ కళాశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీలలిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2019 బెస్ట్ ఔట్ స్టాండింగ్ స్టూడెంట్‌గా సీహెచ్ పూర్ణ నాగసూర్య వినయ్‌ను ఎన్నుకుని అభినందించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ఆశోక్‌రెడ్డి, డైరక్టర్ అంబేద్కర్, మేనేజింగ్ డైరక్టర్ డా.సుధీర్, అకడమిక్ కోఆర్డినేటర్ రామారావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఫిజియోథెరిఫీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాహుల్ షేక్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్


కంచిలి: ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు..


ఎల్ఎన్ పేట: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో..


పలాస: సూదికొండపై జాతీయపతాకాన్ని ఎగురవేస్తున్న యువత


టెక్కలి కోర్టు ఆవరణలో న్యాయాధికారి శ్రీనివాసరావు


పోలాకి: దేశ నాయకుల వేషధారణల్లో దీర్ఘాశి పాఠశాల విద్యార్థులు


హిరమండలం: ఎంపీడీవో కార్యాలయం వద్ద..



నందిగాం: హర్ ఘర్ తిరంగా ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, నేతలు


నరసన్నపేట: పేదలకు నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న న్యాయాధికారి హరిప్రియ

14 మంది విద్యార్థులకు సైకిళ్లు

పొందూరు: తాడివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులకు వసుదైక కుటుంబం ఫౌండేషన్ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలో తల్లిదండ్రులు లేని పిల్లలకు సైకిళ్లను అందించేందుకు ఇటీవల వసుదైక కుటుంబం ఫౌండేసన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు పాఠశాల నుంచి 14 విద్యార్థులను ఎంపిక చేశారు. సుమారు రూ.1.20 లక్షలకు పైగా విలువచేసే సైకిల్లను సర్పంచ్ తమ్మినేని మనెమ్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ టి.అమ్మాజీ సైకిళ్లను విద్యార్థులకు అందించారు. హెచ్ఎం కంటయ్య, ఎన్‌జీసీ కో-ఆర్డినేటర్ హరిప్రశన్న మాట్లాడుతూ- విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించేందుకు ఫౌండేషన్ ముందుకు వచ్చిందన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసనలు


ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్సీ సంఘాల నాయకులు

ఇచ్ఛాపురం: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని ఎస్సీల ఐక్యవేదిక పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా దేవరాజ్ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ గురువారం ఎస్సీ ఐక్య పోరాట సమితి సభ్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు. అనంతరం బస్టాండ్ జంక్షన్ నుంచి దాసన్నపేట జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. తిరిగి బస్టాండ్ జంక్షన్‌కు చేరుకొని మానవహారం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్టికల్ 341కు విరుద్ధం మళ్లీ విస్తృత ధర్మాసనం సమీక్షించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నగిరి మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు డొప్ప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి పందిరి లోకేశ్వరరావు, గిరిధరరావు, ఎన్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నెలివాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



రణస్థలం: ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నెలివాడ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. అంబేడ్కర్ నేటి యువతరానికి ఆదర్శమని పలువురు అన్నారు. కార్యక్రమంలో జై భీమ్ భారత్ యువజన సంఘం అధ్యక్షుడు ముక్కు రాము, పల్ల నీలయ్య, సాకేటి పోతయ్య, దుక్క ఆదినారాయణ, పల్ల అప్పన్న, టొంపల సూరప్పడు, లండ రామప్పడు, తదితరులు పాల్గొన్నారు.

కాలి నడకన తిరుపతికి భక్తులు

లావేరు: పాతకుంకాం గ్రామానికి చెందిన వెంకటేశ్వర స్వామి భక్తులు గురువారం కాలినడకన తిరుపతికు బయలుదేరారు. శెటికం వెంకటరమణ, సిరిపురపు పోలారావు, ఆళ్ల శంకర్, ఇజ్జు మెరియబాబు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలినడకన తిరుపతి వెళ్లి మొక్కులు చెల్లించుకోవడానికి తాము ముందు నుంచి అనుకున్నామని, అందుకే తాము ఇలా కాలినడకన తిరుపతి బయలు దేరామని చెప్పారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం

ఆమదాలవలస: పట్టణానికి ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థకు చెందిన సెంట్రల్ ఫైనాన్స్ టిటరసీ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎం.వెంకట్‌తిలక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఈ ప్రశంసాపత్రాన్ని ఆయనకు అందించారు. సైబర్ నేరాలపై మున్సిపాలిటీ, మండలం, సరుబుజ్జిలి, ఎల్ఎన్ పేట మండలాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినందుకు ఈ ప్రశంసాపత్రాన్ని అందించారు.

మినీ రిజర్వాయర్‌గా మార్చడమే లక్ష్యం

రణస్థలం: లావేరు మండలం బుడుమూరు చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చి, రైతులకు సాగు నీరు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం మడ్డువలస కాలువ డీఈ నాగేశ్వరరావు, ఏఈ కోటేశ్వరరావుతో ఆయన సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బుడుమూరు చెరువును మినీ రిజర్వాయర్ చేపట్టే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను కోరారు.

జెండా పండగలో ఘర్షణ

కవిటి: గొర్లెపాడు పాఠశాల ఆవరణలోనే జెండా పండగపై ఘర్షణ జరిగిందని, పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు కమిటీ ఛైర్మన్ ఎ.గీత తెలిపింది. ఆమె తెలిపిన వివరాల మేరకు.. పాఠశాల వద్ద గురువారం జెండా వందనంలో పాల్గొనాలని హెచ్ఎం ఆహ్వానం మేరకు గీత వచ్చింది. ఆ సమయంలో సర్పంచ్ భర్త కె.వల్లభరావు గీతను అడ్డుకొని నెట్టివేశాడు. ఆ తర్వాత సర్పంచ్ కె.వసంతి వచ్చి ఆమెపై దాడికి పాల్పడింది. విషయం తెలుసుకున్న గీత భర్త ఉమాపతి అక్కడికి వచ్చి ప్రశ్నించగా, అతడిపై కూడా చేయి చేసుకున్నారు. ఆ తర్వాత గ్రామంలోని గీత ఇంటికి వచ్చి వల్లభరావు అసభ్య పదజాలంతో మాట్లాడి హెచ్చరించాడు. దీంతో వారిని నుంచి రక్షణ కల్పించాలని గీత పోలీసులకు అందించిన ఫిర్యాదులో కోరింది. అయితే పోలీసులు మాత్రం గ్రామానికి వెళ్లి ఇరుపక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చినట్టు గ్రామస్థులు చెబుతున్నారు. పోలీసులు మాత్రం ఫిర్యాదు ఏమీ అందలేదని చెబుతుండడం విశేషం.

ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు


ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్న దృశ్యం

గార: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి, దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు అప్పట్లో ఉత్తమ విద్యార్థులకు ప్రకటించిన నగదు పురస్కారాలను గురువారం గార జడ్పీహెచ్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులో ఇద్దరు ఉత్తమ విద్యార్థులకు ప్రదానం చేశారు. పదో తరగతి పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన గదిలి వైశాలి, డి.వెంకటేష్‌లకు ఈ నగదు పురస్కారాలను ఎర్రన్న బంధువులు రిటైర్డు ఎంఈవో బోర వాసుదేవరావు, పాఠశాల హెచ్ఎం పద్మావతి అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం రేపు

ఎచ్చెర్ల: కొయ్యాం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు, ఇతర మరమ్మతుల కోసం ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.